మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శనివారం 23 మార్చి 2024 | పేజీలు 8

## పాలమూరు ఎమ్మెల్సీ ఎన్నిక

# ప్రతిష్ఠాత్మకం



- అన్ని దారుల్లో బిఆర్‌యస్ దూకుడు
- గెలుపు భారమంతా కాంగ్రెస్ ఎమ్మెల్యేలదే
- గోవాకు తరలిన నడిగడ్డ ప్రజాప్రతినిధులు
- జోరుగా ధన ప్రవాహం, లాబియింగ్
- జంపింగ్ జిలానిలతో అయోమయ పరిస్థితులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** ఈ నెల 28వ తేదీన మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నిక జరగనుంది. కాంగ్రెస్, టిఆర్‌యస్ పార్టీలు తమతమ అభ్యర్థులను పోటీలో నిలబెట్టి ఈ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. భారతీయ జనతాపార్టీకి ఆశించిన మేరకు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు లేకపోవడంతో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఆ పార్టీ దూరంగా ఉంది. ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జోరుగా లాబియింగ్ నిర్వహిస్తున్నారు. పెద్ద ఎత్తున ధన ప్రభావం కనిపిస్తుంది. ఆ పార్టీ నుండి ఈ పార్టీలోకి, ఈ పార్టీ నుండి ఆ పార్టీలోకి వలసలు వెలుతున్నాయి. యంపిటిసిలు, జడ్‌పిటిసిలు, మున్సిపల్ కౌన్సిలర్ల తీరుపై ప్రధాన రాజకీయ పక్షాల నాయకులు అయోమయానికి గురౌతున్నారు. టిఆర్‌యస్ పార్టీకి చెందిన ఓటర్లు పెద్ద సంఖ్యలో ఉండడంతో ఈ సారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఖచ్చితంగా మహబూబ్‌నగర్ స్థానానికి దక్కించుకోవాలని బిఆర్‌యస్ నేతలు పట్టుమీద ఉన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి

మిగతా 2లో

## అక్రమ వెంచర్లపై

# చర్యలకు మంగళం

- ఒక వెంచర్‌లో రాళ్లు తొలగించి చేతులు దులుపుకున్న అధికారులు
- మున్సిపల్ అధికారుల తీరు పట్ల సర్వత్ర విమర్శలు

**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని కురుమిద్దరోడులో గల సర్వేనెంబర్ 736/2బి, 736/4, ఆరు ఎకరాల వెంచర్, 54/యు జిపికి ఇచ్చిన 1400 గజాల స్థలంలో అక్రమ వెంచర్ అని మున్సిపల్ అధికారులు దృష్టికి వచ్చినప్పటికీ చర్యలకు మంగళం పలికారు. గత పది రోజుల నుండి అక్రమ వెంచర్లపై సూర్య దినపత్రికలో ప్రచురణ అయిన కథనాలకు స్పందించిన మున్సిపల్ అధికారులు 746/ఈ/1 గల నాలుగు ఎకరాల వెంచర్ లో రాళ్లు తొలగించి చేతులు దులుపుకున్న విషయం పాఠకులకు విధితమే, మున్సిపల్ అధికారులు తీరు పట్ల సార్వత్ర విమర్శలు గుప్పిస్తున్నాయి, కొందరు అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి,



అక్రమ వెంచర్ చేసిన వ్యక్తులపై నోటీసులు జారీ చేసి, ఆ వెంచర్లలో నోటీస్ బోర్డును ఏర్పాటు చేసినట్లయితే ప్రజలు మోసపోయే అవకాశం ఉండదని, అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు, అక్రమ వెంచర్ల పట్ల కఠినంగా

మిగతా 2లో

## పాఠశాల స్థలాన్ని పరిశీలించిన డీఈవో రవీందర్

- కంప చెట్లు తొలగించి బౌండరీస్ ఏర్పాటు చేయాలని ఆదేశం



**అడ్డాకుల మేజర్ న్యూస్ :** మండల కేంద్రం మండల పరిషత్ కార్యాలయం పక్కన గల పాఠశాల స్థలాన్ని శుక్రవారం డిఇఓ రవీందర్ పరిశీలించారని ఎంఈఓ నాగయ్య తెలిపారు అట్టి స్థలంలో కంపచెట్లు తొలగించి బౌండరీస్ ఏర్పాటు చేయాలని ఎంపీడీవో శ్రీనివాసులు ఏపీ ఓ విజయలకు ఆదేశించారని ఆయన అన్నారు అదేవిధంగా సర్వేనెంబర్ 530.531. 532లో గల మూడు ఎకరాల పాఠశాల స్థలాన్ని ఉపాధి హామీ కూలీల ద్వారా చదును చేయాలని తెలిపారు అనంతరం ఎంఈఓ నాగయ్య తో కలిసి పాఠశాల స్థల వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో డీఈఓ రవీందర్ తోపాటు తాసిల్దార్ మదన్మోహన్ గౌడ్ సీఈఓ బాలు యాదవ్ ఎంఈఓ నాగయ్య మండల పరిషత్ సూపర్డెంట్ శివప్రసాద్ ఎంపీ ఓ విజయ్ ఇన్చార్జి హెడ్మాస్టర్ ఉమాపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వనపర్తి పట్టణ అభివృద్ధి పై

# కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదు

- రోడ్ల విస్తరణ, మంచినీటి సరఫరా, నిరంతర విద్యుత్ సరఫరా బాధ్యత కాంగ్రెస్ దే
- రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణ అభివృద్ధి పై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని, బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన రోడ్ల విస్తరణ పనులు తప్ప కాంగ్రెస్ గెలిచిన మూడు నెలల కాలంలో ఒక తట్ట మట్టి కూడా ఎత్తలేదని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ అధ్యక్షతన వనపర్తి పట్టణ అభివృద్ధి పై లక్ష్మి కృష్ణ గార్డెన్స్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న డా. చిన్నారెడ్డి వనపర్తి రోడ్ల విస్తరణ తీర్మానం జరిగినప్పుడు ఎమ్మెల్యేగా ఉన్నారని, ఆనాటి 210 జీవో ప్రకారం రోడ్ల విస్తరణలో ఇల్లు కోల్పోయిన బాధితులకు పునరావాసం, నష్టపరిహారం చెల్లించాలని, రోడ్ల విస్తరణ పై ఆర్ అండ్ బి ఈఈ దానయ్యను సంప్రదించగా ఎలాంటి బడ్జెట్ అలోకేషన్ చేయలేదని, తామేమి చేయలేమని చెప్పాడని, పట్టణంలో మూడు రోజులకు ఒకసారి కూడా తాగునీరు రావడం లేదని, రానున్న ఎండాకాలం దృష్ట్యా మంచినీటి సరఫరాపై

మిగతా 2లో

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలి

**అమ్రాబాద్ మేజర్‌న్యూస్:** అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు కలిగిన వారందరూ ఎన్నికల్లో తప్పనిసరిగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎంపీడీవో మోహన్ లాల్ పేర్కొన్నారు. శుక్రవారం అమ్రాబాద్ మండలంలోని అమ్రాబాద్, తిర్మలాపూర్, ప్రశాంత్ నాగర్ తదితర గ్రామాలలో చేపడుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఇంటింటికీ తిరిగి ఓటు ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకుని నర్సరీలో మొక్కలకు నీటిని పోశారు. అనంతరం నీటి ప్రాముఖ్యత, నీటిని వృధా చేయకుండా సంరక్షించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మల్లేష్ ఎంపీ ఓ వెంకయ్య ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏఈపలు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణి




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం వాసవి క్లబ్, క్లాస్మేట్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు వాటర్ బాటిల్స్ ను పంపిణీ చేశారు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్, క్లాస్మేట్ క్లబ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్మిచర్ల రమేష్ తనయుడు కల్మిచర్ల సాయి తేజస్ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్లాస్మేట్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు వాసా రాఘవేందర్ హాజరయ్యారు, అనంతరం వారు రమేష్ మాట్లాడుతూ క్లాస్మేట్ క్లబ్, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్య అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్, క్లాస్మెట్ల అధ్యక్షుడు రాఘవేందర్, జూలూరు సత్యం, దుగ్గి అశోక్, రాజేందర్, వాసా లక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్మల, రఘురాం తదితరులు ఉన్నారు.

## నీటిని వృధా చేయరాదు...
### - మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జె, శివరాం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నీటిని వృధా చేయరాదని, పొదుపుగా వాడాలని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జె, శివరాం తెలిపారు. శుక్రవారం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా నీటి యొక్క ఆవశ్యకత, నీటిని ఎలా పొదుపు చేయాలన్న విషయాలను డాక్టర్ శివరాం ఆధ్వర్యంలో సిబ్బందికి, రోగి సహాయకులకు వివరించారు, వర్షం వచ్చినప్పుడు వరదగా వచ్చే నీటిని వృధా కాకుండా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు, నీటిని వడసి పట్టడం వల్ల భూగర్భ జలాలు పెరిగి ప్రకృతిలో చెట్లు పెరిగి కాలుష్యం తగ్గించడానికి దోహదం పడతాయన్నారు, ప్రభుత్వ ఆసుపత్రిలో కులాయి ద్వారా నీటి వృధా కాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ యశోద, నర్సింగ్ ఆఫీసర్స్ , పారామెడికల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, ఇతర సహాయక సిబ్బంది అందరూ ఉన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ధారా భాస్కర్



**నవాబ్‌పేట మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా కరించి నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా డా. మల్లురవిని ఎంపిక చేసినందుకు ముఖ్యమంత్రి నివాసంలో నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి మల్లురవి టీపీసీసీ కో ఆర్డినేటర్ ధారా భాస్కర్‌నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఇంచార్జి మధుసూదన్ రెడ్డి, పెరిక శ్యాం మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పనిచేసే నాయకునికి అధిష్టానం టికెట్ ఇవ్వడం గొప్ప నిర్ణయం తీసుకున్నారు అని నాగర్‌కర్నూల్ పార్లమెంటు సీటు హస్తానిదే అని అన్నారు.

# ఉపాధి హామీకి కనీస వసతులు కరువు

**- పని ప్రదేశంలో షేర్‌నెట్స్, మంచినీరు కరువు - రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలి**

**- ప్లకార్డులతో ఆందోళన చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి యం.ఆంజనేయులు**





**చిన్నంబావి మేజర్‌న్యూస్:** చిన్నంబావి మండలం, దగడపల్లి గ్రామం ఉపాధి పని ప్రదేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి యం.ఆంజనేయులు గ్రామ కమిటీ అధ్యక్షులు రాముడు కూలీల సమస్యలపై మాట్లాడారు. వలసలను నివారించి, స్థానికంగా ఉపాధి కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం అనేక మందికి పని కల్పిస్తున్నది. మండుటెండలను సైతం లెక్కచేయకుండా పనులకు వెళ్తుండగా కనీస వసతులు కూడా కల్పించడం లేదని ఫలితంగా కూలీలు వడదెబ్బ బారిన పడుతుందన్నారు. ఉపాధి హామీ పనులు చేపడుతున్న పని ప్రదేశాల్లో కూలీల కోసం టెంట్లు, తాగునీరు, అందుబాటులో ఉంచాలనే నిబంధన ఉంది. కానీ వేసవికాలం ప్రారంభమైనా అధికారులు వీటిపై దృష్టి సారించడం లేదు. పని ప్రదేశం లో సేదతీరేందుకు చెట్లను ఆశ్రయిస్తున్నారు. అవీ కూడా లేకపోతే తలకు తలపాగా చుట్టుకుని ఎండలోనే భోజనం చేస్తున్నారు. తాగడానికి కనీసం నీరు కూడా అందుబాటులో ఉంచడం లేదు. కూలీలే ఇంటి నుంచి బాటిళ్లలో నీటిని తెచ్చుకుంటున్నారు. రైతు భూముల్లో పనులు లేనందున ప్రత్యేకంగా ప్రతి కూలీ మనిషికీ 100 రోజుల పని రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని,ఇప్పటికే పని చేసిన ఆరు వారాల కూలీ డబ్బులు చెల్లించాలని, పే స్లిప్ లు ఇవ్వాలని, అదేవిధంగా ప్రమాద బీమా 5 లక్షలు కల్పించాలని ప్రతి గ్రామానికి ఒక్క %ూా% ను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తు ప్లకార్డులతో ఆందోళన చెయడం జరిగింది.

## రైతులకు వేసవి దుక్కులపై అవగాహన - వ్యవసాయ విస్తరణ అధికారి భరత సింహా



**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా చాగాపురం రైతు వేదిక నందు వ్యవసాయ విస్తరణ అధికారి భరత సింహా ఆధ్వర్యంలో రైతులకు వేసవి దుక్కులపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి భరత సింహా మాట్లాడుతూ పంటలకు వేసవి దుక్కులు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి. చాలా మంది రబీ పంటలు కోయగానే పొలాన్ని అలాగే వదిలేస్తారు. మళ్లీ తొలకరితోనే ఖరీఫ్‌కి సన్నద్ధమవుతారు. చినుకులు పడగానే దుక్కులు దున్నడం మొదలెడతారు. అలాకాకుండా వేసవిలోనే దుక్కులు దున్నడం వల్ల చాలా ప్రయజనాలు ఉంటాయి. వేసవి లోతు దుక్కుల వలన కలిగే ప్రయోజనాలు : వేసవి లోతు దుక్కులతో భూమిలో తేమ నిల్వ సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం సాధారణంగా చాలా మంది రైతులు సేద్యానికి గొర్రు, గుంటక, దంతె, కల్టివేటరు లాంటి పరికరాలను పదే పదే ఉపయోగించటం వలన నేల లోపల 3-5 అంగుళాల లోతులో గట్టి పొర ఏర్పడుతుంది. అందువల్ల నేలకు నీటిని పీల్చుకొనే సామర్థ్యం తగ్గుతుంది. కాబట్టి నేలను లోతుగా దున్నటం వల్ల ఈ గట్టి పొర ఛేదించబడి నేలకు నీటిని పీల్చుకొనే శక్తి అధికమవుతుంది. అంతే కాకుండా భూమిలోని లోత్కైన పొరల నుంచి నీరు ఆవిరి కాకుండా ఉంటుంది. లోత్కైన వేసవి దుక్కులు (30 సెం. మీ.) వాలుకు అడ్డంగా దున్నటం వలన వర్షపు నీరు వృధా పోకుండా భూమి లోపలి పొరల్లోకి చేరుతుంది. ఒకవేళ వాలుకు అనుకూలంగా దున్నితే నేల కోతకు గురయ్యే అవకాశం ఉంది. సాళ్ళ వెంట వర్షపు నీరు పరుగెత్తి సారవంతమ్కైన మట్టినంతా ఒరవడికి గురిచేసి భూమిని నిస్సారంగా తయారు చేస్తుంది. వాలుకు అడ్డంగా దున్నుకోవటం వలన ఈ సమస్య అధిగమించబడి, భూమి ఎక్కువ తేమను గ్రహించి నిల్వ చేసుకొనే సామర్థ్యాన్ని పెంపొందించుకుంటుంది. లోతు దుక్కుల వలన నేలలోని నీరు ఇంకని పొరలు తొలిగిపోయి, నీరు ఇంకే గుణం పెరుగుతుంది. దీని వలన భూమిపై పడిన ప్రతి వర్షపు నీటి బిందువు అక్కడికక్కడే ఇంకి, నీరు పరిరక్షింపబడుతుంది. తద్వారా నీటిని పరిరక్షించడమే కాకుండా నేల కోతను కూడా నివారిస్తుంది. వర్షాధార పంటలు వివిధ కీలక థల్లో బెట్టకు గురైనప్పుడు (లేదా) తక్కువ వర్షపాతం నమోదు అయినప్పుడు పంట వేర్లు లోతుగా పోవడం వలన నేల లోపలి పొరల్లోని తేమను మరియు పోషకాలను గ్రహించి బెట్టను తట్టుకునే శక్తిని చేకూరుస్తుంది. వేసవి లోతు దుక్కులతో భూసారాన్ని పెంపొందించుకోవటం వేసవిలో లోతు దుక్కి చేసినపుడు భూమి గుల్ల బారి, గట్టి పొరలు ఏర్పడకుండా మెత్తగా తయారవు తుంది. అంతేగాకుండా, లోతు దుక్కుల వలన ఖరీఫ్, రబీ పంట వశేషాలు, కలుపు మొక్కలు, పంట మొక్కల నుండి రాలిన ఆకులు వంటి వివిధ సేంద్రీయ పదార్థాలు ఎరువుగా మారతాయి. తద్వారా నేలలో తేమ శాతం పెరగడంతో పాటు సేంద్రీయ కర్బన శాతం, పోషక పదార్థాలు పెరుగుతాయి. దీని వలన మేలు చేసే సూక్ష్మ జీవులు గణనీయంగా వృద్ధి చెందటమే కాకుండా, వానపాములు కూడా వృద్ధి చెందుతాయి. తద్వారా భూసారం వృద్ధి చెందుతుంది. వేసవిలో లోతు దుక్కులు దున్నే ముందుగా భూమిలో పశువుల ఎరువు గానీ, కంపోస్టు గానీ, చెరువు మట్టిని గానీ వెదజల్లటం వలన నేల సారవంతం అవుతుంది. ఈ వేసవి లోతు దుక్కులు దున్నే ముందు పొలంలో పశువుల మందలు గానీ, గొర్రెల మందలు గానీ వదలాలి. ఇలా చేయడం వలన అవి విసర్జించే మల మూత్రాదులు భూమిలోనికి చేరటం వలన సేంద్రీయ పదార్థం పెరిగి భూసారం వృద్ధి చెందుతుంది. తద్వారా, ప్రత్యేకించి పశువుల ఎరువును (లేదా) రసాయన ఎరువును కొనవలసిన ఖర్చు తగ్గుతుంది. ఈ విధంగా సేంద్రీయ ఎరువులను అందించటం ద్వారా పండించే పంటల్లో స్థూల-సూక్ష్మ పోషక పదార్థాల లోపాలను నివారించుకోవచ్చు. అంతే కాకుండా లోతు దుక్కుల వలన భూమి లోపలి పొరల్లోని మట్టి భూమి పైకి, భూమి పైమట్టి లోపలి పొరల్లోకి కలిసిపోవడం ద్వారా భూసారం సమానంగా మొక్కలకు అందుతుంది.

## పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా తల్లి బిడ్డ క్షేమం - మహమ్మదాబాద్ సెక్టర్ సూపర్వైజర్ మల్లమ్మ



**మహమ్మదాబాద్ మేజర్‌న్యూస్:** భారత దేశంలోని బాల బాలికలకు, గర్బవతులకు (ముఖ్యంగా పేద వారి పిల్లలకు, పేద మహిళలకు) పుష్టికరమైన ఆహారము (సంపూర్ణ ఆహారము) అందటంలేదని, వారికి పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశంతో భారత ప్రభుత్వము, ఆంగన్వాడీ కేంద్రాల వ్యవస్థను ప్రవేశ పెట్టిందని మహమ్మదాబాద్ సెక్టర్ సూపర్వైజర్ మల్లమ్మ అన్నారు. పోషణ మాసంలో భాగంగా మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ 2 లో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు చేసిన అంగన్వాడీ టీచర్ యం ప్రియాంక. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన మహమ్మదాబాద్ మండలం సెక్టర్ సూపర్వైజర్ మల్లమ్మ మాట్లాడుతూ ఈ అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టిక ఆహారం గుడ్లు. పాలు. ఆకుకూరలతో కలిపిన పప్పు అన్నం. గర్భవతులు.బాలింతలు. తప్పకుండా తీసుకోవాలని అన్నారు. గర్భవతులు ఈ పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ద్వారా ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తారని తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని అన్నారు. అలాగే ప్రీ స్కూల్ కి వచ్చే పిల్లలకు అంగన్వాడి కేంద్రం ద్వారా అందించే పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అంగన్వాడీ టీచర్స్ ప్రీస్కూల్‌కి వచ్చే విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలకు దీటుగా విద్యాబుద్ధులు నేర్పిస్తారని మీ విద్యార్థులని అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని అన్నారు. ప్రతినెల గర్భవతులకు అంగన్వాడి కేంద్రాలలో బరువులు చూస్తారని. అలాగే గర్భిణీ స్త్రీలకు. చిన్నపిల్లలకు గవర్నమెంట్ వైద్యులు వ్యాధి నిరోధక టీకాలు వేస్తారని మరచిపోకుండా ఈ వ్యాధి నిరోధక టీకాలు తీసుకోవాలని అన్నారు. అ %ళ11:58 ూవీ, 3/22/2024ర% ం91 93815 77703: అంగన్వాడీ టీచర్ గృహ సందర్శన చేసి బాలింతలకు గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య విషయంలో సలహాలు సూచనలు ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు. అంగన్వాడీ టీచర్స్. అరుణ. లలిత. పాఠశాల హెడ్మాస్టర్ సరిత.అలాగే రాధిక వేణు గౌడ్. తిరుపతమ్మ పాల్గొన్నారు.

## అనాథవృద్ధులకు శ్రీసాయి హాస్పటల్‌లో ఉచిత వైద్యం

**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** 60 యేళ్ల వయస్సు దాటిన సంతానం లేని అనాథ వృద్ధులు తమ రేషన్ కార్డు, ఆధార్ కార్డులు వెంబడి తీసుకోని వచ్చి నారాయణ పేట పట్టణం పాత బస్టాండ్ దగ్గర ఉన్న శ్రీ సాయి హాస్పిటల్ లో ఉచితంగా వైద్యము అందిస్తామని, సామాన్య నిరుపేదలకు మేము అందిస్తున్న ఈ అవకాశం అర్హులైన వారు అందరూ తప్పక ఉపయోగించికోవాలని డాక్టర్ కార్తీక్ గందె పత్రిక ముఖంగా పేర్కొన్నారు.

## శాంతినగర్ పిఎస్‌కు ఎస్పీ రాక

**వడ్డేపల్లి మేజర్‌న్యూస్:** శాంతినగర్ పోలీస్ స్టేషన్కు ఈనెల 28 గురువారం జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీరీత్‌రాజ్ వస్తున్నట్లు జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం పేర్కొన్నారు. వడ్డేపల్లి మండల ప్రజలకు అందుబాటులో ఉంటారని దీర్ఘకాలంగా సమస్యలు పెండింగ్లో ఉన్నవారు. సమస్యలు పరిష్కారం కాలేదని భావించేవారు. జిల్లా కేంద్రానికి రాలేని వారు .శాంతినగర్ పోలీస్ స్టేషన్ లో ఎస్పీ సమక్షంలో మీ సమస్యలను ఎస్పీకి తెలుపగలరు.

## గుడిబండ రవి ఘర్ వాపస్ త్వరలో బిజెపి గూటికి

### - బిజెపి అధిష్టానంతో చర్చలు



**అడ్డాకుల మేజర్‌న్యూస్ :** మండలం గుడిబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గుడిబండ రవీందర్ త్వరలో బిజెపిలో చేరనున్నట్లు (గర్వాపస్ ) సమాచారం కాంగ్రెస్ నాయకుల తీరుపై అతను అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తుంది గతంలో గుడిబండ రవీందర్ బిజెపి పార్టీలో ఉండి అడ్డాకుల ఉమ్మడి మండలంలోపార్టీని ముందుకు నడిపిస్తూ అధిష్టానం ఆదేశానుసారం క్రమశిక్షణతో ఉండి పార్టీ పటిష్టత కొరకు కృషి చేశారు కొన్ని పరిస్థితుల ప్రభావం కారణంగా కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ బలోపేతం కృషి చేస్తూ ముందుకు సాగారు ప్రస్తుతం మండలంలో కాంగ్రెస్ నాయకులు ఒంటెద్దు పోకడ నచ్చకపోవడంతో మళ్లీ సొంతగూటికి చేరేందుకు సన్నద్ధమవుతున్నారు గద్వాల జేజమ్మ ప్రస్తుత ఎంపీ అభ్యర్థి డీకే అరుణ తో సన్నిహితం అలాగే దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి డోకుర్ పవన్ కుమార్ రెడ్డి తో ఉన్న సత్సం బంధాలు గర్వపసికి బలం చేకూరుస్తున్నట్లు తెలుస్తుంది ఇప్పటికే బీజేపీ అధిష్టానంతో పెద్దలతో బిజెపి పార్టీలో చేరేందుకు ఏర్పాట్లు పూర్తయినట్లు సమాచారం రెండు మూడు రోజుల్లో సొంత గూటికి బిజెపిలోకి గుడిబండ రవీందర్ చేరునున్నారు గత రెండు మూడు రోజుల క్రితం అడ్డాకుల మండలంలోని బిజెపి నాయకులు కొందరు పార్టీ పదవులకు రాజీనామా చేసి పార్టీలో కొనసాగుతామని పదవులకు రాజీనామా చేశారు గుడిబండ రవి బిజెపిలో చేరడంతో పార్టీకి పూర్వ వైభవం వచ్చి బోలోపేతమే కాకుండా ప్రస్తుత.ఎంపీ ఎలక్షన్లో పార్టీకి మేలు జరగనుందని మండలంలోని కొందరు బిజెపి శ్రేణులు నాయకులు గుసగుసలు చేస్తున్నారు.

## రాజోలి మస్జీద్‌కు విరాళం



**వడ్డేపల్లి మేజర్‌న్యూస్:** రాజోలి మండల కేంద్రంలోని మస్జీద్ మరమ్మతు పనులకు కాంగ్రెస్ డీసీసీ కార్యదర్శి, మైనారిటీ కో.ఆప్షన్ మెంబర్ సిరాజ్ అహ్మద్రూ 20వేల విరాళమిచ్చారు. ఈ సందర్భంగా రాజోలి మైనారిటీ సోదరులు సిరాజ్ అహ్మద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజోలి ఉమర్ రఫీ ఆసిఫ్ నజీర్ శాలు పాల్గొన్నారు.

## బాధితురాలికి 2 లక్షల రూపాయలు ఆర్థిక సాయం



**శ్రీరంగాపూర్ మేజర్‌న్యూస్:** శ్రీరంగాపురం గ్రామానికి చెందిన ఎస్సీ కురుమన్న కూతురు భార్గవి డైలాసిస్ అనారోగ్యంతో బాధపడుతూ ఉంటే మెరుగైన వైద్యం కోసం శ్రీరంగపురం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డి చర్ల శ్రీహరి రాజు అన్నను కలవగా ఈ విషయం తూడి మెగా రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఎమ్మెల్యే వెంటనే స్పందించి భార్గవికి ఎల్ఓసి రెండు లక్షల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ప్రపంచ జలదినోత్సవ అవగాహన కార్యాచరణ పోటీలు




**మహబూబ్‌నగర్ విద్యాభిభాగం మేజర్‌న్యూస్ :** జిల్లా విద్యాశాఖ, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ (సీజీఆర్) మరియు తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరంల సంయుక్త ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మార్చి 22 నాడు జరిగే ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా నీటి యొక్క ఆవశ్యకత, నీటిని సంరక్షించడానికి చేపట్టాల్సిన పద్ధతులు, నీరు మనకు ఎంత అవసరమో దాని ప్రాముఖ్యతను తెలియజేసే అంశాలకు సంబంధించి జిల్లాలోని అన్ని పాఠశాలలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తమ బాధ్యతగా విద్యార్థులకు వివరిస్తూ వివిధ రకాల పోటీలు అనగా డ్రాయింగ్, కవిత్వం, పాటలు, చర్చ, ఉపన్యాసం మొదలైన పోటీల ద్వారా విద్యార్థులలో అవగాహన కల్పించడం అనేది అభినందనీయమని, ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంను దిగ్విజయ వంతం చేయడంలో సహకరించిన తెలంగాణ బయలాజికల్ సైన్స్ ఫోరంను అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి బి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రస్తుతం బెంగళూరులో ఎదుర్కొంటున్న నీటికొరతను, నీరు సంరక్షించలేకపోవడం వలన ఎదురవుతున్న పరిస్థితులు, భవిష్యత్తులో దాని తీవ్రతను వివరిస్తూ విద్యార్థి దశ నుంచి నీటి సంరక్షణకై మరియు నీటిని పొదుపుగా వాడడం కొరకు విద్యార్థులలో సంకల్పాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రతి పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బయోలాజికల్ సైన్స్ ఫోరం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బషీర్, నరసింహులు గౌడ్, విద్యావతి, రాములు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

### - తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి సురేష్




**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ ,పేషంట్ కేర్, సెక్యూరిటీ, సూపర్వైజర్ కార్మికులకు తక్షణమే పెండింగ్ వేతనం చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి సురేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో వనపర్తి జనరల్ ఆస్పత్రి కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని, కార్మికుల సంఖ్య పని భారం తగ్గించాలని కోరుతూ ఆస్పత్రి డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ రంగారావుకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వేతన బడ్జెట్ రాలేదని సాకు చూపుతూ ఏజెన్సీ నిర్వాహకులు కార్మికులకు పెండింగ్ వేతనం చెల్లించకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. వేతనం అందకపోవడం చేత కార్మికులు ఇంటి కిరాయిలు, నెలవారి ఈఎంఐ, పొదుపు సంఘాల చెల్లింపులు లాంటి వాటిని చెల్లించలేక అవమానాలకు గురవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ఎడ్యుకేషన్ పరిధిలోని ప్రభుత్వ ఆస్పత్రులు, మెడికల్ కళాశాలలకు డిసెంబర్ నెల నుండి వేతనాల బడ్జెట్ విడుదల చేయకపోవడం సమంజసం కాదని అన్నారు. కార్మికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జనరల్ ఆస్పత్రి డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ రంగారావు స్పందిస్తూ ఐదు రోజుల్లో వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఆస్పత్రి ఆర్ఎంఓలు డాక్టర్ ప్రభాకర్, రవిశంకర్, ఏవో, ఆసుపత్రి ఏఐటీయూసీ యూనియన్ నాయకులు, కార్మికులు గంధం శ్రీను, నరసింహ, రాజేష్, జలాల్, నరేందర్, రాము, శ్రీనివాసులు,ముజాహిద్, నాగరాజ్, ఉదయ్ కుమార్, శాంతన్న, ప్రశాంత్, చంద్రశేఖర్, కళావతి, ఇందిరా, శకుంతల, కవిత రాణి, ఉష, సంతోషమ్మ, చంద్రకళ, లక్ష్మమ్మ, భాగ్యమ్మ,శ్వేత, నవనీత తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీలో చేరిన భీఆర్ఎస్ పార్టీ నాయకులు



**కోయిల్‌కొండ మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న ఇబ్రహీంనగర్ గ్రామపంచాయతీలో శుక్రవారం ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో భీ ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జగన్ గౌడ్ ,ఆనంద్ గౌడ్ ,మాజీ ఎంపిటిసి నారాయణతో పాటు మహిళా నాయకులు భారీ మొత్తంలో ఇబ్రహీంనగర్‌లో ఉన్న భీ ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆమె తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి భీ ఆర్ఎస్ పార్టీ నాయకులు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆమె తెలియజేశారు. అదేవిధంగా గ్రామ గ్రామాలు అన్ని అభివృద్ధి చెందుతాయని అని తెలిపారు. అదేవిధంగా ఇబ్రహీం నగర్ గ్రామపంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి తమ వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై. విద్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడుగు వెంకటయ్య, సత్యపాల్ రెడ్డి, రవి నాయక్, రామస్వామి, బండి నాగరాజ్, యువ నాయకులు మనోజ్ కుమార్, విక్రమ్ గౌడ్, భాస్కర్ నాయక్, సందీప్, వై. రాజు గౌడ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పూలే అంబేద్కర్ 4వ జాతర కర పత్రం విడుదల



**పాలమూరు మేజర్‌న్యూస్:** పూలే అంబేద్కర్ 4వ జాతర ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు బాలరాజు ఆధ్వర్యంలో ఆ సంఘం ప్రతినిధులతో కలిసి శుక్రవారం స్థానికఅంబేద్కర్ కళాభావనంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సిరిసనోల్ల బాలరాజ్ మాదిగ మాట్లాడుతూ వచ్చే మే నెల 27న అంబేద్కర్ కళాభవన్ లో పూలే అంబేద్కర్ నాలుగవ జాతర పెద్ద ఎత్తున నిర్వహించనున్నామని తెలిపారు. జాతరకు ప్రొఫెసర్లు,జానపద కళాకారులు మేధావులు,విధ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు పాల్గొంటారన్నారు. పూలే అంబేద్కర్ గార్ల జీవిత చరిత్ర వారు చేసిన సేవలను వివరిస్తూ రాత్రంతా ఆట ఆట మాటతో జాతర కొనసాగుతుందని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బహుజనులు మరియు వివిధ సంఘాల నాయకులు పూలే అంబేద్కర్ జాతర కార్యకర్తలు జాతరకు వచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలియపరుస్తున్నాం ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ జాతర వ్యవస్థాపక అధ్యక్షులు బోయిపల్లి నరసింహులు, వ్యవస్థాపక కార్యనిర్వహణ అధ్యక్షులు మామిడి సామెల్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిళ్ల రఘునాథ్, జుట్ల రవికుమార్, జాన్సన్ బాబు పాల్గొన్నారు.

## పిల్లల ఎదుగుదల సంరక్షణపై ప్రత్యేక దృష్టి



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట సెక్టార్ వల్లపట్ల కళాభవనంలో శుక్రవారం ఉదయం పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని సిడిపిఓ దమయంతి తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు. చిరుధాన్యాలు. బాలమృతం యొక్క ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరించారు సెక్టార్ సూపర్వైజర్ విజయ మనెమ్మ తల్లులను ఉద్దేశించి తల్లి గర్భం నుండి బిడ్డకు రెండో పుట్టినరోజు వరకు వేయి రోజుల ప్రాముఖ్యత గురించి వివరించడం వివరించారు పిల్లల సంరక్షణలో తల్లితండ్రులు పాలుపంచుకోవాలని సూచించారు ఉమెన్ హబ్బు వెంకటమ్మ మాట్లాడుతూ మహిళల హక్కులు. లింగ వివక్షత. చదువు ప్రాముఖ్యత మొదలగు వాటిపై అవగాహన కల్పించారు అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు కార్యక్రమంలో ప్రదీప్. సూపర్వైజర్ రాధిక హెల్త్ సిబ్బంది అంగన్వాడి టీచర్లు. పిల్లల తల్లులు హాజరయ్యారు.

## సామాజిక వివాహనికి ఆహ్వానం



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** జంబూద్వీప జన జాగృతి (%జీ%3 )ఆధ్వర్యంలో జరుగుతున్న వీరపాగ రామకృష్ణ మహారాజ్, సింధు మహారాణిల జాంబవ వారసుల సామాజిక వివాహ మహెూత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ కు వివాహ పత్రిక అందజేసి ఆహ్వానించారు. ఈ ఆహ్వాన కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య మహారాజ్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మెంబర్ గంధం నాగరాజు, వనపర్తి జిల్లా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సాయిలీల , కొమ్ము చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ మల్లు రవి నియామకం పట్ల హర్షం



**లింగాల, మేజర్ న్యూస్:** లోక్‌సభ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ రిజర్వ్‌డ్ ఎస్సీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ మల్లు రవి నీ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించడం పట్ల మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు వెంకటేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ పిలిస్తే పలికే ప్రజా నాయకుడిగా డాక్టర్ మల్లు రవి జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. రాజకీయ కుటుంబ నేపథ్యం ఉన్న మల్లు రవి 1991 ,1998 లలో రెండు సార్లు నాగర్ కర్నూల్ ఎంపీగా పనిచేశారని అదేవిధంగా 2008లో జడ్చర్ల శాసనసభ్యులుగా ప్రజాసేవకు అంకితభావంతో పని చేశారని గుర్తు చేశారు. గత 35 సంవత్సరాలుగా ప్రజల మద్యన ఉంటు, పక్షాన నిలచి ప్రజల గొంతుకగా కాంగ్రెస్ విజయం కొరకు అహర్నిశలు చేస్తున్న కృషికి గుర్తింపుగా కాంగ్రెస్ అధిష్టానం డాక్టర్ మల్లు రవికి ఈ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించిందన్నారు. ఎంపీగా పనిచేసిన అనుభవంతో జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో తనకంటూ క్యాడర్ను ఏర్పాటు చేసుకుని, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలోని తిష్ట వేసి డిసిసి అధ్యక్షులు డాక్టర్ వంశీ కృష్ణ తోకలిసి అన్ని నియోజకవర్గాల్లో పర్యటిస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే దేశంలో అభివృద్ధి సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో వివరిస్తూ ఆరు గ్యారెంటీ హామీలు పక్కాగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ప్రజలకు వివరిస్తూ మల్లు రవి గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలోకి వస్తేనే దేశం సుభిక్షంగా ఉటుందని క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించడానికి కాంగ్రెస్ శ్రేణులు సమాయత్తం కావాలని అన్నారు.

# రాష్ట్ర బార్డర్ చేక్పోస్ట్ లలో పోలీసులు సమన్వయంతో పనిచేయాలి

### - సమావేశంలో పాల్గొన్న తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర పోలీస్ నారాయణపేట సి.ఐ.. శివశంకర్





**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** కర్ణాటక, తెలంగాణ రాష్ట్రలలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శుక్రవారం ఉదయం కర్ణాటక రాష్ట్రం లోని కాలబుర్గి జిల్లాలోని చించోలి డిఎస్పి సంగమంత్ హిరేమత్ ఆధ్వర్యంలో సేడం సర్కిల్ ఆఫీస్ లో బార్డర్ పోలీసులతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు బార్డర్ పోలీసులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలు సజావుగా జరిగేందుకు కృషి చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ పాల్గొన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టల వద్ద అధికారులు సమన్వయం పాటిస్తూ ఎప్పటికప్పుడు పకడ్బందీ చర్యలు చేపట్టేలా సమావేశంలో చర్చించారాన్నరు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. బార్డర్ చెక్పోస్ట్ లలో అక్రమంగా డబ్బు, మద్యం, గంజాయి బంగారం ఇతర విలువైన వస్తువులు రవాణా జరుగకుండా సమన్వయంతో పనిచేసి తగు చర్యలు తీసుకోవాలన్నారు. బోర్డర్లలోని గ్రామలలో నకిలీ ఓటర్ల పై నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే బార్డర్ పోలీస్ స్టేషన్లలో క్రైమ్ కు సంబంధించి, రోడ్డు ప్రమాదాలకు సంబంధించి పూర్తి సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకొవాలని సూచించారు అన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు డిఎస్పి బాలకృష్ణారెడ్డి, తాండూర్ రూరల్ సిఐ, అశోక్ నారాయణపేట సీఐ శివశంకర్, కొడంగల్ శ్రీధర్ రెడ్డి, కర్ణాటక బోర్డర్ లో ఉన్న సిఐలు ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన గద్వాల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి సరిత తిరుపతయ్య





**గద్వాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం అమరవాయి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చలివేంద్రాన్ని ఎర్పాటు చేయడం జరిగింది. గద్వాల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి సరిత తిరుపతయ్య చలివేంద్రం ప్రారంభించారు. ఎండల నేపథ్యంలో ప్రయాణికుల, బాటసారుల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం మంచి ఆలోచన అని సరితమ్మ పేర్కొన్నారు. వారితో పాటు అమరవాయి గ్రామ మాజీ ఎంపీటీసి అమరవాయి కృష్ణారెడ్డి, లతిపూరం వెంకట్రంరెడ్డీ, పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి, సద్దలోనిపల్లి గోపాల్, తిమయ్య, బీకే లక్ష్మాన్న, సమెల్, బండ భాస్కర్, ఎన్.ఎస్. నాగరాజు, ధోని ఆంజనేయులు దేవరాజు గోకారి తిప్పన్న రాజు, వెంకటేష్, చిన్న సంజన్న, నాగేందర్ యాదవ్, పులిపాటి వెంకటేశ్, ఉసిక పరుషరం. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోఆర్డినేషన్ అధికారులతో సమావేశం నిర్వహించిన రాయచూర్ ఎస్పీ నిఖిల్ : డి.ఎస్పీ.లింగయ్య





**నారాయణపేట్‌టౌన్ మేజర్‌న్యూస్:** కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలలో పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రైచూర్‌లోని శక్తినగర్‌లో ఎస్పీ నిఖిల్ %ఖ్రూా% ఆధ్వర్యంలో పోలీసు అధికారుల కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించి ఎన్నికలకు సంబంధించి మరియు బోర్డర్ నేరాలకు సంబంధించిన సమాచారం ఇచ్చిపుచ్చుకోవాలని మరియు సమన్వయంతో పనిచేసి ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని రాయచూర్ ఎస్పీ నిఖిల్ ఐ.పి.ఎస్ తెలిపారు. ఇంతకుముందు ఎలక్షన్స్ సమయంలో బార్డర్ జిల్లా పరిధిలోని గ్రామాలలో ఎలక్షన్స్ సంబంధించి పాత నేరాలు ఏమైనా గొడవలు, సమస్యలు జరిగిగాయా, కేసులు ఏమైనా నమోదు అయినయా అని మరియు రౌడీ షీటర్స్, అనుమానిత వ్యక్తులు మొదలగు వారు ఎన్నికల సమయంలో ఏమైనా సమస్యలు సృష్టించారా అని అంశాలపై చర్చించడం జరిగిందని మరియు ఎన్నికల సమయంలో బోర్డర్ చెక్పోస్టుల ఏర్పాటు గురించి చెక్పోస్టులలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, అక్రమ నగదు, మద్యం, గంజాయి, విలువైన వస్తువుల రవాణా వాటిని నియంత్రించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, నకిలీ ఓటర్లు మొదలగు విషయాలపై చర్చించడం జరిగిందని డీఎస్పీ లింగయ్య గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట డిఎస్పి లింగయ్య, కృష్ణ ఎస్సై నవీద్, గద్వాల పోలీసులు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంత్రాలయం పోలీసులు, కర్ణాటక పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలి : నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి సత్తాచాటాలని నర్సారెడ్డి భూపతిరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అధ్యక్షతన మల్కాజిగిరి పార్లమెంట్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా వ్యవసాయ శాఖ మంత్రి, మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి తుమ్మల నాగేశ్వర రావు, మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిని పట్నం సునీతా మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంత్ రావు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, సుధీర్ రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి లు, మల్కాజిగిరి పార్లమెంట్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ నుండి రేవంత్ రెడ్డిని గెలిపించి ఇక్కడి ప్రజలు ఒక మహోన్నతమైన కార్యాన్ని మొదలు పెట్టారని, దాని వల్ల నేడు మన రాష్ట్రానికి పట్టిన చీడ, పీడ వదిలిపెట్టడానికి రేవంత్ రెడ్డికి వెయ్యి ఏనుగుల బలం చేకూరిందన్నారు. నేడు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడంలో ప్రధాన పాత్ర పోషించారని, అదే విధంగా ఇప్పుడు కూడా ప్రతి కార్యకర్త సునీతా మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలునిచ్చారు.

## ప్రకృతిని కాపాడుకుందాం భూమిని రక్షిద్దాం.. ఎర్త్ అవర్ సందర్భంగా త్రివేణి విద్యార్థుల ప్రతిజ్ఞ

జీడిమెట్ల మేజర్ న్యూస్ : స్థానిక త్రివేణి స్కూల్ లో మార్చి 23 న విశ్వవ్యాప్తంగా జరువుకునే ఎర్త్ అవర్ సందర్భంగా భూమిని రక్షిస్తాం భూతాపాన్ని తగ్గిస్తాం అంటూ విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ప్రతి సంవత్సరం దాదావు190 దేశాలలో పర్యావరణం పై అవగాహన కల్పించేందుకు ఉద్యమ స్థాయిలో ఆచరిస్తున్న నియమము ఎర్త్ అవర్ అని, ఇది ప్రతి సంవత్సరం మార్చి నెల ఆఖరి శనివారం రాత్ర 8:30 నుండి 9:30 వరకు మన ఉపయోగించే విద్యుత్ పరికరాలు లైట్లు నిలిపి వేయడమే ఎర్త్ అవర్ ముఖ్య ఉద్దేశమని పాఠశాల నిర్వాహకులు సుబ్బారావు, వెంకట్రావు, నళినిలు ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ భూమిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని, నీ వంతు నీవుగా కొంత చేసినట్లయితే సమాజమంతా చేసినట్లే అని, ఒకరు ఒకరు కలిపితేనే సమాజం అవుతుంది అని అదే ఎర్త్ అవర్ ముఖ్య లక్ష్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని మార్చి 23 శనివారం రాత్ర 8:30 నుండి 9:30 వరకు ఉపయోగించని విద్యుత్ ఉపకరణాలను ఆపివేసి భూమిని కాపాడుకునే యజ్ఞంలో అందరం బాధ్యత తీసుకుంటామని సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## బి.వి.ఆర్.ఐ.టి హైదరాబాద్‌లో పదవ జాతీయస్థాయి సాంకేతిక ఉత్సవం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బి.వి.ఆర్.ఐ.టి మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల జాతీయస్థాయి సాంకేతిక ఉత్సవం, మేధాన్వేష్ 2కె 24 ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. రెండు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సాంకేతిక ఉత్సవంలో 30 కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు వివిధ సాంకేతిక పోటీలలో పాల్గొన్నారు. ఈ జాతీయ స్థాయి పోటీలకు 500 మంది ప్రస్తుత సాంకేతిక పైన నిర్వహించిన వివిధ పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎలుకో కంపెనీ వైస్ చైర్ పర్సన్ వనిత ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వనిత మాట్లాడుతూ దేశానికి ప్రతిభ గల మహిళలు ఎంతో అవసరమని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె వి ఎన్ సునీత మాట్లాడుతూ ఈ దశమ సాంకేతిక కార్యక్రమంలో విభిన్నమైన పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తదనంతరం మేధాన్వేష్ 2కే24 సమన్వయకర్త డాక్టర్ అమ్రీత మాట్లాడుతూ అన్ని రకాల సాంకేతికతల మీద విద్యార్థులకు అవగాహన కలిగేలా ఈ మేధాన్వేష్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సాంకేతిక ఉత్సవమునకు వివిధ కళాశాలల నుంచి మంచి స్పందన లభిస్తుందని తెలిపారు.

# నీరు తరిగేది పదిలపర్చుకోవడం మనవిధి

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.వెంకటి

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: తరిగేవిధి అని – నీటిని పదిల పర్చుకోవటం మన విధి అని హైద్రాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారి డా. వెంకటి అన్నారు. శుక్రవారం ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా హైదాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారి డా. వెంకటి మాట్లాడుతూ, నీరు ప్రజలకు నీటి పెద్దలు వలన వచ్చే దుష్పరినామాలను వివరించాలని, వైద్యాధికారులను, సిబ్బందిని కోరారు. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంటనునిర్మించు కోవటం, ఇంటిలోని నల్లిలను ఆవుచేయటం, పైవులను వెంటనే మరమ్మత్తులను చేయటం ద్వారా నీటి వ్యర్థాన్ని ఆసివేయటం, వంటగది నుండి వచ్చే నీటిని పెరటి మొక్కలను పెంచటం, వర్షపునీటిని నిలువచేసి అవసరాలకు వాడుకోవటం ,మొక్కల ను పెంచటం వంటి చర్యలు చేపట్టడం ద్వారా భావితరాలకు జల వనరుల ను అందించవచ్చని డా. వెంకటి తెలిపారు.



ఈ కార్యక్రమంలో డా పద్మ , డా.రేవతి, అములు (డి ఈఎంఓ) డా. డెమో శ్రీనివాసరావు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వేములయ్యగౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఆర్ఎస్ వనస్థలిపురం డివిజన్ నాయకులు, అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కూరెళ్ల వేములయ్యగౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎల్బీనగర్ నియోజకవర్గంకు చెందిన మాజీ కౌన్సిలర్, కర్మన్‌ఘాట్ అంజన్న ఆలయ కమిటి మాజీ చైర్మన్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్‌తో పాటు కూరెళ్ల వేములయ్యగౌడ్ గురువారం ఏఐసిసి వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపామున్సి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావుల సమక్షంలో టి పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్ ఆధ్వర్యంలో కూరెళ్ల వేములయ్యగౌడ్, ఈశ్వర మ్మ యాదవ్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వేములయ్యగౌడ్ మార్యాద పూర్వకంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్.ఎఫ్.ఐ ఎల్బీనగర్ నూతన కమిటి ఎన్నిక

### అధ్యక్ష, కార్యదర్శులుగా అరుణ్, స్టాలిన్





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారత విద్యార్థి సమాఖ్య (ఎస్.ఎఫ్.ఐ ) ఎల్బీనగర్ సర్కిల్ నూతన కమిటిని ఎన్నుకున్నారు. అద్యక్షులుగా అరుణ్, కార్యదర్శిగా స్టాలిన్, ఉపాధ్యక్షులుగా వేణు, జ్యోతిబాసు, సుమంత్, రమేష్, సహాయ కార్యదర్శిలుగా శివ, నవీన్, శ్రీ కాంత్‌లతో పాటు పలువురు కమిటి సభ్యులుగా నియమితులయ్యారని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి. శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి శంకర్, జిల్లా సహాయ కార్యదర్శి గుండె శికుమార్‌లు మాట్లాడుతూ విద్యా రంగ సమస్యలపై, స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల కోసం విద్యార్థి లోకం ఉద్యమ బాట పట్టాలన్నారు. నేడు కార్పోరేట్ కళాశాలలు విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తు దోపిడీ చేస్తున్నారన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు ఫీజుల దోపిడితో పాటు పుస్తకాలు, బ్యాగులు అమ్ముతు వ్యాపారం సాగిస్తున్నాయని దీనిని అరికట్టే విధంగా విద్యా శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మల్కాజ్‌గిరిలో కాంగ్రెస్ గెలుపు ఖాయం

### ఎల్బీనగర్‌లో అత్యధిక ఓట్ల మెజారిటీ అందిస్తాం

### కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ ఇన్‌చార్జ్ జక్కిడి ప్రభాకర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి నియోజకవర్గం అభ్యర్ధి అయిన పట్నం సునీతమహేందర్‌రెడ్డికి ఎల్బీనగర్ నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ అందజేసి గెలిపించుకుంటామని కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ ఇన్‌చార్జ్ జక్కిడి ప్రభాకర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యం తీసుకురావాలన్న ధృఢ సంకల్పాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. పార్లమెంట ఎన్నికలలో భాగంగా మాల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇన్‌ఛార్జ్ తుమ్మల నాగేశ్వర్‌రావు అధ్యక్షతన జయలక్ష్మి గార్డెన్స్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని ఎల్బీనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, దానికి తోడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇస్తున్న ప్రత్యేక రాయితీలతో కాంగ్రెస్ అభ్యర్ధి సునీతమ్మకు సంపూర్ణ మద్దతు అందుతుందన్నారు. మల్కాజ్‌గిరి నుంచి సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించుకొని బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు సరైన బుద్ధిచెప్పాల్సిన అవసర ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# గీతమ్‌లో ప్రపంచ నీటి దినోత్సవం







హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : గీతం స్కూల్ ఆఫ్ సెన్స్ లోని రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'ప్రపంచ నీటి దినోత్సవాన్ని' శుక్రవారం ఘనంగా నిర్వహించారు. 'శ్రేయస్సు, శాంతి కోసం జలం అనే ఇతివృా ఎత్తంతోనిర్వహించిన ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్. ఉమాదేవి మాట్లాడుతూ,జనాభా పెరుగుదల, పారిశ్రామికీకరణ, వాతావరణ మార్పుల వంటి పెరుగుతున్న సవాళ్ల నేపథ్యంలో నీటి సంరక్షణ ప్రాముఖ్యత పెరిగిందన్నారు. నీటి కొరతను పరిష్కరించడానికి అందరికీ స్వచ్ఛమైన నీటిని అందించడానికి సనుష్టి కృాఎషి అవసరమని ఆమె నొక్కి చెప్పారు. సానురస్యాన్ని పెంపొందించడం లో,శ్రేయస్సును సృాఎష్టించడంలో,భాగస్వామ్య సవాళ్లకు స్థితిస్థాపకతను పెంపొందించడంలో నీటి పాత్ర అమూల్యమైనదన్నారు.

రుదర్రం ఉన్నత పాఠశాలలో అవగాహనా కార్యక్రమం,

రసాయన శాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టీ.బీ. పాత్రుడు, తోటి ఆధ్యాపకులు, బీఎస్సీ విద్యార్థులతో కలిసి డాక్టర్ ఉమ రుదర్రం ఉన్నత పాఠశాలలో నీటి సంరక్షణ ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. నీటి వనరులను కాపాడుకోవడం లో తను నిబద్ధతను ప్రదర్శించేలా విద్యార్థులు, అధ్యాపకులు నీటి సంరక్షణ ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులలో సృాఎజనాత్మక ఆలోచనలు రేకెత్తించి, నీటి సంరక్షణపై మరింత అవగాహన కల్పించేందుకు గోడ పత్రిక రూపకల్పన పోటీలు, ముఖానికి రంగులు వేసుకునే కార్యక్రమాన్ని నిర్వహించారు. విజేతల ప్రతిభను గుర్తించడంతో పాటు నీటి సంరక్షణ కార్యక్రమాలలో వారంతా చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించేందుకు గాను బహుమతులు, ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. సుస్థిరమైన నీటి నిర్వహణ, అందరికీ స్వచ్ఛమైన నీటిని అందించే దిశగా పనిచేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం ముగిసింది.

# భగత్ సింగ్ వర్ధంతి వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించండి : రాయ బండి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : యుక్త వయసులోనే దేశ స్వాతంత్రం కోసం ఉరి కొయ్యలు ముద్దాడిన విప్లవకా రులు షహీద్ భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్,వర్ధంతి వేడుకలను ఈనెల 23న తెలంగాణ అమరవీరుడు సిరిపురం యాదయ్య చౌరస్తా కొత్తపేటలో నిర్వహిస్తున్నామని వర్కర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాయబండి పాండురంగాచారి రాష్ట్ర నాయకులు ఎస్.వి రాములు, కొప్పు యాదయ్య రంగారెడ్డి జిల్లా కన్వీనర్ పూజారి శ్రీను రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో సంయుక్తంగా ప్రకటించారు. ఈ సందర్భంగా పాండురంగ చారి మాట్లాడుతూ వర్కర్స్ పార్టీ బాధ్యులు మరియు ప్రతి ఒక్కరూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వేడుకలు, సమావేశాలు, సభలు,నిర్వహించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్ సిద్ధాంతాల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ప్రతిన పూనాలని పాండురంగ చారి కోరారు.

# తెలంగాణలో కట్టిన నిర్మాణాలు అద్వితీయం



హైదరాబాద్, మేజర్ న్యూస్: శౌర్యం, త్యాగానికి నివాళిగా, ప్రపంచంలోనే అతిపెద్ద అతుకులు లేని ఉక్కు నిర్మాణం అయిన తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపాన్ని హైదరాబాద్ ఆవిష్కరించింది. మట్టి దీపం ఆకారంలో ఉండే ఈ నిర్మాణ అద్భుతం 2,88,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో అమరుల జ్ఞాపకంగా, వారికి నివాళిగా నిలుస్తుంది . వినూత్న డిజైన్, నిర్మాణ సాంకేతికతలకు నిదర్శనం అయిన ఈ మార్గదర్శక నిర్మాణం గురించి సోమవారం, మార్చి 25న రాత్రి 8 గంటలకు కేవలం హిస్టరీ టీవీ 1 8 లో మాత్రమే ప్రసారం కానున్న ఓఎమ్జి! యే మేరా ఇండియా ఏడవ ఎపిసోడ్‌లో తెలుసుకోండి. ఒక కొత్త ఒరవడిని సృా ఎష్టిస్తూ తన పదో సీజన్ కి చేరుకున్న ఈ ఫ్యాక్చువల్ ఎంటర్ టైన్మెంట్ షో ప్రతి సోమవారం రాత్రి 8 గంటలకు ప్రసారమవుతుంది. తమ అసమానమైన ప్రతిభతో, వింత వింత అభిరుచులతో, సమాజాన్ని ప్రభావితం చేస్తూ, సాంకేతిక అద్భుతాలను సృాఎష్టిస్తున్న అబ్బురపరిచే, ఆహా అనిపించే వ్యక్తుల కథలను వీక్షకులకు అందిస్తూ తన వాగ్దానాన్ని నిలబెట్టుకుంటోంది. తమ రాష్ట్ర హీరోలను స్మరించుకోవడంలో ఆ రాష్ట్రం ప్రదర్శించిన అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది. తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం ఈ సోమవారం రాత్రి 8 గంటలకు ఓఎమ్జి యే మేరా ఇండియా!లో.హైదరాబాద్ నగరంలో నిర్మించిన ఈ ఇంజినీరింగ్ అద్భుతాన్ని చూసి గర్వపడండి. ఇదే కాదు, ప్రపంచ రికార్డు బద్దలు కొట్టేందుకు కనీవినీ ఎరగని ఎత్తులను అధిరోహించిన ముంబయికి చెందిన గోవిందా కథతో పాటు, ఇలా దేశవ్యాపితంగా ప్రేరణ పంచే మరెందరో వ్యక్తుల కథలను తెలుసుకోండి!ఓఎమ్జి యే మేరా ఇండియా' ప్రతీ సోమవారం రాత్రి 8 గంటలకు. కేవలం హిస్టరీ టీవీ 18 లో!

# అత్యాధునిక ఓపెన్ ఎంఆర్ఐ యంత్రాన్ని విజయ డయాగ్నస్టిక్స్‌లో ఏర్పాటుచేసిన : ఫ్యూజిఫిల్మ్ ఇండియా



**ఫ్యూజిఫిల్మ్ ఓపెన్ ఎంఆర్ఐ టెక్నాలజీ ఇమేజింగ్ కొత్త శకాన్ని పరిచయం చేస్తుంది**

హైదరాబాద్, మేజర్ న్యూస్: అధునాతన డయాగ్నస్టిక్ ఇమేజింగ్ అందుబాటును విస్తృాఎతం చేస్తూ, ఫ్యూజిఫిల్మ్ ఇండియా భారతదేశపు అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ బి 2 సి డయాగ్నస్టిక్ చైన్ అయిన విజయ డయాగ్నస్టిక్ సెంటర్ లో అద్భుతమైన ఓపెన్ ఎంఆర్ఐ యంత్రం ఎపెర్టో లూసెంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ కార్యక్రమంలో ఫ్యూజిఫిల్మ్ ఇండియా ఎండీ కోజీ వాడా,హెల్త్ కేర్ బిజినెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, హెచ్ఓడీ చందర్ శేఖర్ సిబల్, విజయ డయాగ్నస్టిక్ సెంటర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శేషాద్రి వాసన్ పాల్గొన్నారు. ఈ భాగస్వామ్యం రోగి–కేంద్రకృాఎత ఇమేజింగ్ సాంకేతికతను అభివృాఎద్ధి చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది. ఈ సందర్భంగా ఫ్యూజిఫిల్మ్ఇండియా హెల్త్ కేర్ బిజినెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎచ్ఓడీ చందర్ శేఖర్ సిబల్ మాట్లాడుతూ ,ఫ్యూజిఫిల్మ్ ఇండియా స్థిరమైన అభివృా ఎద్ధితో ఎంఆర్ఐ టెక్నాలజీలో ముందంజలో ఉంది. ఇక్కడ మేము ఎప్పుడూ అధిక రిజల్యూషన్, క్రిస్టలైన్ ఇమేజింగ్ రూపంలో తదుపరి పురోగతిని కనుక్కోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇది మరింత ఖచ్చితమైన రోగ నిర్ధారణకు సహాయ పడుతుందని అన్నారు. అదే సమయంలో ,సౌకర్య వంతమైన ఎంఆర్ఐ యంత్రాలను నిర్మించడం, స్కాన్ల సమయంలో క్లాస్ట్రోఫోబియా, ఆందోళనను తగ్గించడంతో రోగి–కేంద్రకృాఎత డిజైన్ల పై కూడా దృాఎష్టి పెట్టాము. అందువల్ల, ఎపెర్టో లూసెంట్ రెండు అంశాలను కలపడం ద్వారా పరిశ్రమ బెంచ్ మార్క్‌ను మరింతగా పెంచుతుంది,అధునాతన ఎంఆర్ఐ ఫీల్డును పునర్నిర్వచిస్తుంది. దీని ఏర్పాటు దేశంలో మా సాంకేతిక వ్యాప్తిని మరింత గా విస్తృాఎతం చేస్తుంది. విజయ డయాగ్నస్టిక్ సెంటర్ వంటి మా భాగస్వాములకు క్రమబద్ధమైన, రోగి–కేంద్రకృాఎత, చౌకైన పరిష్కారాన్ని అందిస్తుంది అన్నారు. రోగికి అనుకూల విధానాలను ఉన్నత స్థాయికి తీసుకువెళ్ళడం, ఎపెర్టో లూసెంట్ యొక్క సింగిల్–పిల్లర్ ఎంఆర్ఐ నిర్మాణం ఒక పనోరమిక్ ఓపెన్ వ్యూను అందిస్తుంది. ఇది రోగి ఆందోళనను గణనీయంగా తగ్గిస్తుంది. ఇది సౌకర్యవంతమైన పరీక్ష వాతావరణాన్ని సృా ఎష్టించడానికి మృాఎదువైన సౌండ్ ఆపరేషన్తో విశాలమైన, లేటరల్ టేబుల్ ను కూడా కలిగి ఉంటుంది. అంతేకాక, సిస్టంలో ఉండే ట్రూ ఓపెన్ బోర్ డిజైన్ వివిధ శరీర ఆకృాఎతు లలో ఉండే రోగులకు క్లాస్ట్రోఫోబియా ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఈ భాగస్వామ్యం గురించి తన ఆనందాన్ని వ్యక్తపరుస్తూ, విజయా డయాగ్నస్టిక్ సెంటర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శేషాద్రి వాసన్ మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన రోగనిర్ధారణ పరిష్కారాల ను అందించాలనే ఉమ్మడి లక్ష్యాన్ని పంచుకుంటు న్నందున ఫ్యూజిఫిల్మ్ ఇండియాతో భాగస్వామ్యం కావడం మాకు గర్వంగా ఉంది. ఈ అధునాతన ఓపెన్ ఎంఆర్ఐ యంత్రాన్ని మా కేంద్రాలలో చేర్చడం ద్వారా అత్యుత్తమ రోగ నిర్ధారణ ఖచ్చిత త్వాన్ని కాపాడుకుంటూ సౌకర్యానికి ప్రాధాన్యం ఇవ్వడంలో మాకు సహాయ పడుతుం ది. మా రోగులకు సాధ్యమైనంత ఉత్తమ ఫలితాలను నిర్ధారిస్తుంది. విజయ డయాగ్నస్టిక్ సెంటర్లో , అందుబాటులో ఉన్న వైద్య సేవలన్నింటినీ అందించడమే మా లక్ష్యం. ఈ ఇన్ స్టలేషన్ మేము ఈ ప్రాంతం అంతటా సేవలందించే విధానాన్ని సమూలంగా మారుస్తుందని చెప్పారు. ఫ్యూజిఫిల్మ్ ఇండియా హెల్త్ కేర్ డివిజన్, విజయ డయాగ్నస్టిక్ సెంటర్ మధ్య సహకారం వైద్య సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృాఎద్ధి చేయడానికి,ఈ ప్రాంతంలో రోగుల సంరక్షణను పెంచడానికి భాగస్వామ్య నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఎపెర్టో లూసెంట్ అనేది ఒక కొత్త తరం, ప్రైమ్ ఓపెన్ ఎంఆర్ఐ పరికరం. ఇది ఐపి–రాపిడ్ అనే అత్యాధునిక టెక్నిక్ కలిగి ఉంది. దీనివల్ల స్కానింగ్ సమయం గణనీయంగా తగ్గడం తో పాటు,ఇమేజ్ నాణ్యత అత్యద్భుతంగా ఉంటుంది. ఇందుకు గాను శాంప్లింగ్, ఇమేజ్ రీకన్స్ట్రక్షన్ రెండూ జరుగుతాయి. అదే సమ యం లో ఇటెరేటివ్ ప్రాసెసింగ్ ను ఉపయోగించడం ద్వారా అత్యధిక స్పేషియల్ రిజల్యూషన్తో కూడిన మెరుగైన ఇమేజ్ నాణ్యత అందుతుంది.

# అవినీతిపరులను జైలుకు పంపడం కేవలం నరేంద్ర మోడీకే సాధ్యం



**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.వై.రాజ్ కుమార్**

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):ఢిల్లీ ముఖ్యమంత్రిగా అరవింద్ కేజ్రీవాలే కొనసాగుతారని విద్యాశాఖ మంత్రి, ఆఫ్ సీనియర్ నేత అతిశి వ్యాఖ్యలపై బిజెపి నగర కార్యవర్గ సభ్యులు డా.వై.రాజ్ కుమార్ మండిపడ్డారు. అవినీతిపరులను జైల్లోకి పంపడం కేవలం నరేంద్ర మోడీకే సాధ్యమవుతుందని రాజ్ కుమార్ అన్నారు. లిక్కర్ స్కాం కేసులో ఒక ముఖ్యమంత్రిని ఈడి అరెస్టు చేయడం సిగ్గుచేటని, తక్షణమే అరవింద్ కేజ్రివాల్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా డిమాండ్ చేశారు. దేశంలోని ప్రాంతీయ పార్టీలైన ఆప్, బిఆర్ఎస్, వైఎస్ఆర్ సీపీ, జేఎంఎం, ఎస్పీ, టీఎంసీ, డీఎంకే అవినీతికి పాల్పడం తప్ప దేశానికి చేసేది ఏమీ లేదన్నారు. భారతదేశం ప్రపంచ దేశాలలో విశ్వ గురువుగా మార్చే సత్తా కేవలం భారత ప్రధాని నరేంద్ర మోడీకి ఉందని కొనియాడారు.

# కన్నుల పండుగగా వైభవంగా శ్రీనివాసుని కళ్యాణ మహొత్సవం





హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆమోదగిరి అపోలో ఆసుపత్రి ప్రాంగణంలో కొలువై ఉన్న ఆనందవల్లి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం నందు జరుగుచున్న తృాఎతీయ పుష్కరోత్సవం, 36వ వార్షికోత్సవ మహోత్సవం సందర్భంగా ఈ రోజు శ్రీ శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగినది. శ్రీమాన్ సముద్రాల శ్రీనివాసచార్యులు, గోవర్ధన భట్టాచార్యుల పరివారంచే శ్రీనివాసుని కళ్యాణం చేసిన విధానం భక్తులను ఆకట్టుకున్నది. కళ్యాణం యొక్క విశిష్టత, గొప్పదనం, హైందవ మతంలో ఎన్నో విలువలతో కూడుకొని ఉన్న కళ్యాణ విధానం భక్తులకు శ్రీమాన్ సముద్రాల శ్రీనివాసచార్యులు వివరింప చేశారు. కళ్యాణం అనంతరం దంపతుల మధ్య జరిగే పూల మాలల మార్పిడి, బంతులాట భక్తుల కోలాహలం మధ్యన జరిగినది.

## ఇసుక మాఫియాపై ఉక్కు పాదం

**- ఎస్సై అభిషేక్ రెడ్డి**

**- గస్తీ తిరుగుతూ పోలీసులకు పట్టుబడ్డ టిప్పర్**



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** నవాబ్‌పేట మండలపరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామ సమీపంలోని రోడ్డు మీద వెళ్తూ అక్రమంగా తరలిస్తున్న ఫిల్టర్ ఇసుక టిప్పర్‌ను గస్తీ తిరుగుతున్న సందర్భంగా టిప్పర్ పట్టుబడింది అని ఎస్సై అభిషేక్ రెడ్డి తెలిపారు.టిప్పర్ ను నవాబ్ పేట పోలీసు స్టేషన్ కు తీసుకొని వచ్చినట్లు ఎస్సై అభిషేక్ రెడ్డి తెలిపారు.సంబందించిన టిప్పర్ డ్రైవర్, యజమాని పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఇసుక మాఫియాను సహించేదిలేదని ఎంతటి వారైనా సరేచట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇసుక రవాణా చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి గస్తీ తిరుగుతూ పట్టుబడ్డ వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు.

## నాగర్‌కర్నూల్ ఎంపీగా మల్లు రవిని గెలిపించుకుందాం

**- కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు ముకురాల తిరుపతిరెడ్డి**



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ ఎంపీగా డాక్టర్ మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు ముకురాల తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. 40 సంవత్సరాలు ఒకేపార్టీలో ఉంటూ, ప్రజా సమస్యలపై గళం వినిపిస్తూ ప్రజలకు అందుబాటులో ఉన్న నాయకుడు సీనియర్ టిపిసిసి ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ మల్లు రవి అని ఆయన గుర్తు చేశారు, నాగర్ కర్నూల్ పార్లమెంటు నుండి మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని సూచించారు, ప్రతి కార్యకర్త సైనికులుగా పని చేయాలని కోరారు, ఎంపీ అభ్యర్థిగా మల్లురవిని కేటాయించడం పట్ల సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బిజెపి బూత్ కమిటీ నాయకుల సమావేశం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో బూత్ కమిటీ నాయకుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ కో కన్వీనర్ దాసరాజు ప్రవీణ్ హాజరై మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్నాయి కావున మండల నాయకులు బూత్ కమిటీ సభ్యులు కు మోడీ చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి సూచించారు ఎన్నికల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు వనపర్తి జిల్లా కేంద్రంలో మార్చి 24న 10 గంటలకు సమావేశం నిర్వహించబడుందని సమావేశం విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు అరవింద్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్ రెడ్డి మండల సీనియర్ నాయకులు శక్తి కేంద్ర ఇన్చార్యులు బూత్ కమిటీ నాయకులు కృష్ణ చంద్రశేఖర్ కుమార్ రాఘవేందర్ ఆనంద్ కుమార్ అనురాగ్ వార్ల సురేష్ గౌడ్ తిరుపతి వెంకటేష్ పర్వతాలు దండు కుమార్ ఆంజనేయులు తదితరులున్నారు.

## ఇసుక టిప్పర్ పట్టివేత కేసు నమోదు

**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై మాధవరెడ్డి శుక్రవారం తెలిపారు. ఉదయం 5 గంట సమయంలో నాగర్ కర్నూల్ రహదారి నుండి హైదరాబాద్ ఎక్స్ రోడ్ వెళ్తుండగా అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు వెల్లడించారు, అనుమతులు లేకుండా ఇసుకను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఓటుతో ఎంపీని గెలిపించి సీఎంకు కానుకగా ఇద్దాం

**- వంశీని గెలిపిస్తే పాలమూరు మరింత అభివృద్ధి**

**- విజ్ఞతతో ఓటేద్దాం - ఎంపీగా వంశీనిని గెలిపిద్దాం - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**







**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ఆదమరిస్తే ఆగమైతం అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం లోని క్రీడా మైదానంలో, బాయిస్ కళాశాల మైదానంలో మార్నింగ్ వాక్ సంద ర్భంగా మహబూబ్‌నగర్ ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డితో కలిసి పలువు రు వాకర్స్‌తో మాట్లాడారు. కలివిడిగా మైదానంలో తిరిగి పలు అంశాలపై వాకర్స్‌తో ముచ్చటిం చారు. ఇండోర్ స్టేడియంలో కాసేపు క్రీడాకారులతో కలిసి ఎంపి అభ్యర్థి వంశీచంద్ రెడ్డి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ బ్యాడ్మింటన్ ఆడి క్రీడాకారులను ఉత్తేజ పరిచారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, మహబూబ్‌నగర్ ఎంపి స్థానానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంచార్జీగా కొనసాగుతున్నారని, మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాను అన్నివిధాలా అభివృద్ధి చేయాలనే ఆలోచన ఆయనకు ఉందని, మహబూబ్‌నగర్ జిల్లాను అన్నివిధాలా అభివృద్ధి చేసుకొనుటకు ఇంతకుమించిన అవకాశం మనకు రాదని ఆయన స్పష్టం చేశారు. 1952లో బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మన మహబూబ్‌నగర్‌కు 100 టియంసిల నీటి ప్రాజెక్టుల కోసం అనుమతులు మంజూరు చేసిన, తదనంతరం 1956 లో తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్ర రాష్ట్రం కలిసిన తరువాత తెలంగాణా రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని, మళ్ళీ ఒకసారి మనం ఆదమరిచి ఓటు కాంగ్రెస్ పార్టీకి కాకుండాఏ ఇతర పార్టీలకు వేసిన మన భవిష్యత్తు ను మన పిల్లల జీవితాలను నష్టం చేసినవారిమి అవుతాం అని అలా చేస్తే రాబోయే తరం మనలను క్షమించదు అని ఆయన స్పష్టం చేశారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధికి 3000 కోట్లతో ఇంజనీరింగ్ కళాశాల, మెడికల్ కళాశాల, అగ్రికల్చర్ కళాశాల తో పాటు గా ఎన్నో ఏండ్ల కలను నిజం చేయడానికి 3000 కోట్ల రూపాయలతో కొడంగల్ నారాయణ పేట ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశారు, ఈ ఎత్తిపోతల పథకం ద్వారా సుమారు లక్ష ఎకరాలకు సాగునీరు అలాగే ఎన్నో గ్రామాలకు తాగు నీరు అందుతుంది, అంతే కాదు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీ కి 100 కోట్ల నిధులు తేవడం, ఇంజనీరింగ్ కళాశాల మరియు లా కళాశాల ఏర్పాటుకు సంబంధించి మౌళిక ఆదేశాలు జారీ చేయడం జరిగింది అని ఆయన చెప్పారు. అలాగే మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కోసం రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు అనుమతి ఇచ్చారని, ఆర్%డ%బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి 20 కోట్ల రూపాయలు మంజూరు చేశారని ఆయన గుర్తు చేశారు. ఎలక్షన్ కోడ్ ముగిసిన వెంటనే ఈ అభివృద్ధి పనులు పూర్తిస్థాయిలో ప్రారంభం అవుతాయని ఆయన చెప్పారు. కాబట్టి మనం ఓటు ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇచ్చి, అండగా నిలవాలనీ, ఇంకా అధిక మొత్తంలో ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేసుకొని అధునాతన మహబూబ్ నగర్ ను తయారు చేసుకుందాం అని ఆయన తెలిపారు. మహబూబ్‌నగర్ ఓటర్లు మేదావులు, అందరూ కూడా విజ్ఞతతో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని, ఒకవేళ తప్పుడు నిర్ణయం తీసుకుంటే నష్టపోయేది మహబూబ్‌నగర్ ప్రజలు, ఆగిపోయేది మహబూబ్ నగర్ అభివృద్ధి కాబట్టి ఎలాంటి తప్పు చేయకుండా మహబూబ్ నగర్ అభివృద్ధి కోసం ఓటు వేసి అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని ఆయన మహబూబ్ నగర్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపి అభ్యర్థి వంశీచంద్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్,వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, ఎన్ పి వెంకటేష్, బెక్కెరి మధుసూదన్ రెడ్డి, సిజె బెనహర్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సాయిబాబా, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఫయాజ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు అజ్మత్ అలి, ఏర్పుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల రాజీనామాలు ఆమోదం

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ల రాజీనామాలను జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ ఆమోదించారు. ఈనెల 19న మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ గట్టు యాదవ్ తో పాటు వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ లు సంబంధిత పాలకవర్గ కౌన్సిలర్లతో కలిసి కమిషనర్ పూర్ణచందర్ కు రాజీనామ పత్రాలు అందజేశారు. ఈ మేరకు పూర్ణచందర్ వారి రాజీనామా పత్రాలను జిల్లా కలెక్టర్ కు నివేదించగా కలెక్టర్ వారి రాజీనామాలను శుక్రవారం ఆమోదించారు.

## వృద్ధులకు రెడ్ క్రాస్ సంచార వైద్య సేవలు



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నాగర్ కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నేడు పెద్దముద్దునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిదిలోనీ నల్లవెల్లి గ్రామం మరియు ఉయ్యాలవాడ గ్రామంలోనీ వృద్ధులకు సంచార వైద్య సేవలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ రమేష్ రెడ్డి మాట్లడుతూ నల్లవెల్లి గ్రామం మరియు ఉయ్యాలవాడ గ్రామంలోనీ వృద్ధులకు నేడు వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని ఈ వైద్య శిబిరాలలో 60 ఏళ్లకు పైబడిన 126 మంది వృద్ధులకు వైద్య సేవలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వృద్ధులందరికి మధుమేహం బిపి. పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ ఆరోగ్య శిబిరంలో హైపర్ టెన్షన్, డయాబెటిక్ మందులు మరియు మల్టీవిటమిన్, కాల్షియం టానికులు, కంటి చుక్కల మందులు అందించడంతో పాటు ఆరోగ్యపరంగా తీసుకోవలసిన పలు జాగ్రత్తలను తెలియజేశారు. ఈ క్యాంపులో జిల్లా యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ డి. కుమార్, పర్యవేక్షణా అధికారి కేశవులు, వినోద్, ఏ.ఎన్. ఎమ్. జ్యోతి, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, చారగొండ, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర**

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

**9059897456, 9440126456**